


**హోటల్‌వ్యాపారం**

సల్మాన్, అమీర్, షారుఖ్‌ఖాన్‌ల లాగానే సునీల్‌శెట్టి, సన్నిడియోల్ కలిసి త్వరలో రెస్టారెంట్ల వ్యాపారాన్ని ప్రారంభించనున్నారు. మొదలు ఆస్ట్రేలియాలో ఈ రెస్టారెంట్‌ను ప్రారంభించనున్నారు. అక్కడ భారతీయ సినీ తారల కాస్ట్యూమ్‌లను కూడా ప్రదర్శిస్తారట.

చేశారు. డోలు వాద్య 'ఢమఢమ'లు ఒక్కసారిగా పందిట్లోని వ్యక్తుల నిద్రల్ని కాస్తా పటాపంచలు చేసేశాయి.

ఆ గందరగోళ వాతావరణంలో.. నిమ్మకు నీరెత్తినట్టుగా.. నోట పల్లెత్తుమాట లేకుండా వీధి మూలలో మంచుని తన కొడుకు శీనుకోసం వెర్రివాడిలా ఎదురుతెన్నులు కాస్తున్నాడు శంకరం.


కళ్ళు చించుకుని చిమ్మచీకట్లోకి తొంగిచూస్తున్న అతని చూపులు క్షణం క్షణం విరామం పెంచుకోసాగాయి.

మస్తిష్కం దాదాపుగా మూగవోయివున్నా అతని శరీరం అంతటి చల్లని వాతావరణంలో కూడా ఎడతెరిపి లేకుండా చెమటల్ని ఏకధారగా చిమ్మేస్తోంది.

అలా పెళ్ళిపందిరికి దూరంగా ఏమీ పట్టనట్టుగా మంచుని 'బక' జపం చేస్తున్న భర్తపై విసుక్కుంది శంకరం భార్య శాంత.

"ఎంత స్నేహితుడయినా మధు మీకు బంధువేం కాదు! పెళ్ళి పనులన్నింటినీ అతని నెత్తిన వేసేసి మీరు మంచుని వుంటం ఏమీ బాగోలేదు. నాలుగు రోజులనించీ ఆయనకి క్షణం తీరికుంటం లేదు. మీరేమో ఇక్కడ నిక్షేపంగా మంచుని వున్నారు. పెళ్ళి ఆయన కూతుర్ది కాదు. మీ కూతురిదన్న విషయం మీకు గుర్తుందా అసలు?" భార్య ధోరణి వెంటనే శంకరానికి చిరాకును తెప్పించింది.

"ఏంటే నీ వెధవగోల? ఆపేయ్! సాయంకాలం ఏడింటికి గోపాలన్ ఇంటికెళ్ళిన మన శీను ఇంకా తిరిగి రాలేదని నేను కంగారుతో చచ్చిపోతున్నాను. వాడొస్తేనే గాని నేను కంపాలి దగ్గరకు వెళ్ళేది




లేదు! లేకపోతే సును మెళ్ళో గొలుసు లేదని పెళ్ళివారేం గోలపెడతారో ఏమో?" సాలోచనగా భార్యతో అన్నాడతను.

అది వింటూనే శాంతకి కూడా కంగారు ముంచుకొచ్చింది.

"అయ్యయ్యో! ఏంటండీ! ఈ విషయం ఇంత వరకు నాకెందుకు చెప్పలేదు? ముహూర్తపు వేళ ముంచుకొస్తోంది. పెళ్ళి పిల్ల మెళ్ళో ఇవ్వడా గొలుసు లేకపోతే ఎలా?" ఆందోళనతో అరుస్తున్న భార్య కంఠాన్ని అతికష్టంగా అదుపులోకి తెచ్చాడు శంకరం.

"ఉండవే! వెధవ నోరూ నువ్వూను... నీవా విషయాన్ని వొదిలేయ్! పిల్ల మెళ్ళో గొలుసు విషయం నేను చూసుకుంటాను కాని నీవు లోనికెళ్ళి మిగతా పనుల్ని చూడు!" అంటూ కసురుకున్నాడతను.

దాంతో శాంతకేం చేయాలో తోచక మౌనంగా వెళ్ళి కూతురు గదివంక నడిచింది.

అక్కడ సుజాత కనిపించలేదామెకు.

"సుజాత పిన్నేది సుమా?" అడిగిందామె.

"ఇప్పుడే వాళ్ళింట్లోకి వెళ్ళిందమ్మా!" అంది సుమ.

కూతురు చెప్పింది వింటూనే ప్రక్క వాటా దొడ్డి గుమ్మాన్ని తట్టింది శాంత.

మధు వచ్చి తలుపుల్ని తెరిచాడు.

లోపల సుజాత చంటాణ్ణి వొళ్ళో వేసుకుని కూచుని వుంది.

"సుమకి పెళ్ళి చీరని కట్టించేస్తే నీ పని పూర్తయిపోతుంది సుజాతా! ఓ క్షణం రాకూడదూ" అంది సుజాత.

"వెళ్ళి ఆ పనేదో చూడు సుజాతా! చంటాడి విషయం నాకు వదిలెయ్!" అన్నాడు మధు.

ఆడవాళ్ళ విషయాల్లో జోక్యం చేసుకుంటున్న భర్త వంక మొదటిసారిగా ఓ క్షణం కోపంగా చూసింది సుజాత. కాని వెంటనే శాంత వంక తిరిగింది.

"చంటాడికి పాలిస్తున్నానక్కా. కాగానే వస్తాను. నీవెళ్ళి అన్నీ సిద్ధంచెయ్" అంటున్న ఆమె వంక మళ్ళీ చూడకుండానే అక్కడినుంచి వెళ్ళిపోయింది శాంత.

ఆమె అలా వెళ్ళిందో లేదో భర్త వంక గిరుక్కున తిరిగింది సుజాత.

"ఓపక్క చంటాడి వొళ్ళు పెనంలా కాలిపోతుంటే వాణ్నొదిలేసి వెళ్ళమంటారేంటండీ? సాయంకాలంనుంచి చెబుతున్నాను... హాస్పటల్ కెళదాం అని.. కాని మీరా విషయాన్నే పట్టించుకోకుండా ఎందుకూరుకుంటున్నారో నాకర్థమై చావడంలేదు."

సుజాత అలా అనేసరికి ఆమె మొహాన్ని చూడకుండా పక్కకి తిప్పేసుకున్నాడు మధు. వారం రోజుల క్రితం డాక్టరుగారు చెప్పిన విషయాన్ని ఆమె చెవిన వేసే ధైర్యం అతనికి లేకుండా పోయింది.

"నన్ను క్షమించండి మధుగారూ! నిజాన్ని మీ చెవిన వేయక తప్పదు. మీ చంటాడి పరిస్థితి అంత ఆశాజనకంగా లేదు. వాడు మాతృగర్భంలో వుండగానే శ్వాసకోశం దెబ్బతింది. ఇప్పుడే మందులూ వాణ్ణి బాగుచేయలేవు. ఏ క్షణంలోనైనా వాడి పరిస్థితి విషమించవచ్చు!" అంటున్న డాక్టర్‌గారి వంక అయోమయంగా చూస్తూ వుండిపోయాడతను.

"సార్! మీరే సూపర్ స్పెషాలిటీస్ వున్న హాస్పటల్ అన్నా లేదా ఏ స్పెషలిస్ట్ దగ్గరికి తీసుకువెళ్ళమన్నా తీసుకెడతాను. డబ్బుకోసం వెనక్కి తిరిగిచూడను!" అంటున్న మధువంక విచారంగా చూశారా డాక్టరుగారు.

"లాభం లేదు మధూ! ఓ ఆరునెలల శిశువు జీవి

తంతో అంత నిర్లక్ష్యంగా ప్రవర్తించేంతటి దుర్మార్గుణ్ణి కాను. నాకు ఈ వైద్యరంగంలో వున్న అనుభవం, అవగాహనలని కలబోసి ఓ నిర్ణయానికి వచ్చింతర్వాతే ఈ విషయాన్ని మీకు చెబుతున్నాను. మీ చంటాడి జబ్బుని వేరే కాదు ఏ వైద్యుడూ, ఏ హాస్పటలూ కూడా నయం చేయలేదు. అనవసర ఖర్చూ, శ్రమలకు గురిచేయడం నా అభిమతం కాదు. వాడికి ఆయుష్షున్నంత కాలం బ్రతుకుతాడు. అంతవరకే మీరు సంతోషించండి. అంతకన్నా మించి మీకు ఇతర ఆశల్ని కలిగించలేను"

డాక్టరుగారంత ఖచ్చితంగా, నిర్మొహమాటంగా తన కొడుకు ఆరోగ్య పరిస్థితిని తేల్చేసరికి నోట మాట రాకుండా అచేతనుడై మంచుని పోయాడు మధు. కాని ఈ విషయాన్ని సుజాత కెలా తెలియజేయాలో తెలీక మనసులోనే మథనపడిపోసాగాడు.

అతని అంతర్మథనాన్ని చదివేశారు డాక్టర్‌గారు. "ఈ విషయాన్నవుడే మీ ఆవిడకు తెలియనీకండి. జరిగేది ఎలాగూ జరక్క మానదు. ఆ క్షణంలో ఆమె అంతట ఆమే నిజాన్ని తెలుసుకుంటుంది!" డాక్టరుగారి ఆ సలహాని ఇవ్వాళ్ళు పాటిస్తూ వచ్చాడు మధు.

చంటాణ్ణి హాస్పటల్‌కు ఎందుకు తీసుకెళ్ళడం లేదు? అంటూ ఈ రోజు కాకుండా మరో రోజెవుడైనా అయివుంటే భార్య ప్రశ్న అతన్నింత ఇరకాటంలో పడవేయకుండా వుండేది.

అతనలాంటి ఇబ్బందికి లోనవడానికి కారణం వేరే వుంది.

గత రాత్రి ఏదో మాటల సందర్భంలో అతని ముందుకాళ్ళకి బంధాన్ని వేసేశాడు శంకరం.

"మధూ! పెళ్ళికొడుకు తల్లిదండ్రుల్ని కట్నం లేకుండా పెళ్ళి కొప్పించినందుకు నీకు జన్మజన్మలకు ఋణపడి వుంటాను. వాళ్ళు తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుండా నీ భార్య మెళ్ళోని గొలుసుని తీసి దాన్ని సుమ కోసమే చేయించాం! అంటూ నీవు చూపిన ఔదార్యాన్ని నేను జన్మజన్మలకూ మరచిపోలేను. ఈ పెళ్ళికి ముందే నీ భార్య గొలుసులాంటి దాన్నే తయారుచేయడానికి కంసాలికి ఆర్డరిచ్చిన వైనం నీకు తెలుసు. ఆ గొలుసు కోసమే గోపాలరావు డబ్బు సహాయం చేస్తానన్న విషయాన్ని కూడా నీ చెవిన వేశాను. అయితే ఇవన్నీ సక్రమంగా జరిగిపోవాలని భగవంతుణ్ణి అనుక్షణమూ వేడుకుంటున్నాను.. ఈ ముహూర్తానికే సుమ పెళ్ళి ఖచ్చితంగా జరిగిపోయేలా చూడాల్సిందిగా నిన్ను ప్రార్థిస్తున్నాను. పెళ్ళికోసం ఖర్చు ప్రారంభించాక ఏ కారణం చేతనైనా ఈ పెళ్ళి ఆగిపోవడం అంటూ జరిగితే నాకు మరోసారి కాణీ కూడా అప్పిచ్చే నాథుడు లేడు. ఆ పరిస్థితుల్లో నేనే అఘాయిత్యం చేస్తానో నాకే తెలీదు!" మూర్తీభవించిన మధ్యతరగతి జీవితానికి ప్రతీకగా నిలిచివున్న శంకరం తన పరిస్థితినలా తేటతెల్లం చేయడంతో మధుకంతా అగమ్యగోచరంలా తోచింది.

తన ప్రశ్నకు సమాధానం చెప్పకుండా ఏదో ఆలోచనలోకి జారిపోయిన భర్తను చూస్తున్న సుజాతకి ఏమీ పాలుపోలేదు.

ఈలోగా చంటాడు నిద్ర వస్తున్నట్టుగా పాలు త్రాగడం మానేశాడు.

వాణ్ణి మెల్లిగా పడుకోబెడుతున్న భార్యని చూసిన మధుకి తటాలున ఓ ఆలోచన వచ్చింది.

చంటాడి దుస్థితిని వెల్లడిచేసేందుకు బదులుగా ప్రస్తుతం శంకరం పరిస్థితిని ఆమె దృష్టికి తీసుకుని వచ్చి కొంత సమయాన్ని ఆదా చేయాలనుకున్నాడతను.


"సుజాతా!... శంకరం గారు ఎలాంటి పరిస్థితుల్లో సుమ పెళ్ళిని జరిపిస్తున్నారో నీకు వేరే చెప్పక్కర్లేదు. ఈ సమయంలో మన చంటాడికి సుస్తీగా వుందని తెలిస్తే వాళ్ళింట్లో అంతా కంగారుపడిపోతారు. పైగా పెళ్ళి పందిట్లో కూడా అనవసర కలవరం బయలుదేరుతుంది. మనకోసం సుమ పెళ్ళిని ఆవుచేయడానిక్కూడా వెనుకాడరు శంకరంగారు. ఈ పరిస్థితుల్లో మనం కేవలం ఓ గంట ఓపిక వహిస్తే చాలు! అవుడు మనం వాణ్ణి వెంటనే హాస్పిటల్‌కి తీసుకెళదాం!" అంటున్న భర్తవంక అదోలా చూసింది సుజాత.

తనమంచి భర్త ఏదో దాస్తున్నాడన్న అనుమానం మొదటిసారిగా పొడసూపిందామెకి.

కాని అదేమిటో తెలియకుండా అనవసర వాదనకు నడుం కట్టదల్చుకోలేదామె.


దాంతో వెంటనే లేచి నుంచుంది.

"మీరు చంటాణ్ణి నిద్రబుచ్చండి! నేను వెళ్ళి ఆ పెళ్ళి పిల్ల సింగారాన్ని పూర్తి చేసి వస్తాను!" అంటూ చరాచరా వెళ్ళిపోతున్న భార్యవంట దెబ్బతిన్న వ్యక్తిలా చూశాడు మధు.



**అవకాశవాది**

అమితాబ్‌బచ్చన్‌తో నటించాలన్నది బాలీవుడ్‌లో ప్రతిచిన్న నటుడి ఆశయం. అలాంటి కుర్ర హీరోల్లో సునీల్‌శెట్టి కూడా ఒకడు. అయితే మృత్యుదాత ఫెయిల్ అయిన తర్వాత అమితాబ్ ఇమేజి మీద భ్రమలు తొలగిపోవడంతో 'లాల్‌బాద్‌షా' అని సినిమాలో అవకాశం వచ్చినా డేట్లు లేవని తప్పించుకున్నాడు.




పెళ్ళికూతుర్ని అన్యమనస్కంగానే సిద్ధం చేస్తూన్న సుజాత వంక చూస్తూ శాంత కొంచెం కంగారుపడిన మాట వాస్తవం. పైగా ఆ గదిలోవున్న శంకరం బంధువులు కూడా ఆ విషయాన్ని గమనించినట్లుగా కొంచెం ఆదుర్దాని వ్యక్తం చేయసాగారు.

సుమని ముస్తాబు చేస్తూన్న ఆ అరగంటలో ఏదోవంకతో కనీసం నాలుగు సార్లయినా వచ్చి చంటాణ్ణి చూసి వెళ్ళిందింది సుజాత.

